893) పాడి / అమృతవర్షిణి

ప॥ కలశాపురముకాడ గంధపుమాకుల నీడ। నలరేవు మేలు మేలు హనుమంతరాయ॥

**************************************************************************************************



**************************************************************************************************

చ॥ సంజీవి కొండ తెచ్చి సౌమిత్రి బతికించి। భంజించితి వసురుల బలువిడిని।
కంజాప్తకులరాఘవుని మెప్పించితివి। అంజనీతనయ వో హనుమంతరాయ॥

చ॥ లంక సాధించితివి నీలావులెల్లా జూపితివి। కొంకక రాముని సీత గూరిచితివి।
లంకెల సుగ్రీవునికి లలి ప్రధానివైతివి। అంకెలెల్లా నీకు జెల్లె హనుమంతరాయ॥

చ॥ దిక్కులు గెలిచితివి ధీరత బూజ గొంటివి। మిక్కిలిప్రతాపాన మెరసితివి।
ఇక్కువతో శ్రీవేంకటేశ్వరు బంటవైతివి। అక్కజపుమహిమల హనుమంతరాయ॥